రుణమాఫీ కాలేదు..బోనస్ ఊసే లేదు

ఎల్లారెడ్డిపేటలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 2 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన ప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కాలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభిస్తున్నప్పటికీ ఇప్పటికీ క్వింటాలుకు రూ.500 బోనస్ మాటెత్తడం లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఎంపీపీ పిల్లి రేణుక విమర్శించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ మాట్లాడుతూ, గతేడాది ఇదే నెలలో ఎగువ మానేరు జలకల సంతరించుకోగా ఇప్పుడు బోర్లల్లో నీళ్లు లేని పరిస్థితికి ప్రభుత్వమే కారణమని దుయ్యబట్టారు. ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటీ సరిగా అమలు కావడం లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా తిరుపతినాయక్, సుధాకర్‌రావు, మీసం రాజం, ఎడ్ల లక్ష్మణ్, గడ్డం వెంకటేశ్, పందిల్ల పరశురాములు, భూక్యా ప్రభునాయక్, బందారపు బాల్‌రెడ్డి, సిరిపురం రాజిరెడ్డి, సీత్యానాయక్, విశ్వం, కొత్త అరుణ్ ఉన్నారు.

టెట్ ఫీజు రద్దు చేయాలి

- సీఎంకు పోస్టు కార్డులు రాసిన విద్యార్థులు

సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన పోస్ట్ కార్డులతో బీఆర్ఎస్‌వీ నేతలు, విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 2: లక్షలాది మంది విద్యార్థులు రాసే టెట్ ఫీజును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం టెట్ ఫీజును రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విద్యార్థులు రాసిన పోస్టు కార్డులను ప్రదర్శిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్‌వీ నేతలు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక పేపర్‌కు రూ.200 ఫీజు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక పేపర్‌కు ఫీజు రూ.వెయ్యికి పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన అభయహస్తం మ్యానిఫెస్టోలో ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాలు 11 మాత్రమే నిర్ణయించారని, జిల్లాకు ఒకటి చొప్పున 33 కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు మానాల అరుణ్, పట్టణ ఇన్‌చార్జి ఎస్‌కె బాబా, సాయి, దీపక్, వలబోజు వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

జితేందర్‌రావుకు నంది పురస్కారం

రవీంద్రభారతిలో నంది పురస్కారం అందుకుంటున్న జితేందర్‌రావు

వేములవాడటౌన్, ఏప్రిల్ 2: శిఖర ఆర్ట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వేములవాడ పట్టణానికి చెందిన ఆయాచితుల జితేందర్ రావు విద్యారంగంలో వివిధ రంగాల్లో విశేష సేవలకు నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఇక్కడ ప్రముఖ జ్యోతిష్యుడు, సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ, రచయిత జే.కే. భారవి, నటుడు ఉమామహేశ్వర్, ఆర్గనైజర్ నవీన్, విష్ణు, అశోక్, బాలకిషన్ ఉన్నారు.

ఎన్నికల హామీలు ఏమయ్యాయి ?

- క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఎందుకిస్తలేరు
- ఆరు గ్యారెంటీల అమలెప్పుడో చెప్పాలి
- ఈ నెల 5న జిల్లాలో కేసీఆర్ పర్యటన
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌కు వినతి

అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 2: చార్ సౌ బీస్ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలుచేయడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో స్వయంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి క్వింటాల్‌కు రైతుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. రైతు బంధు రైతుల ఖాతాలో వేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు, చార్‌సౌబీస్ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ, వస్త్ర, వ్యాపార రంగానికి చెందిన వారంతా ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి మరమ్మతు చేసి వ్యవసాయానికి సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వాన్ని బద్‌నాం చేయాలన్న ఉద్దేశ్యంతో మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో వెళ్తున్న క్రమంలో మహిళారైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న సందర్భాలు చూస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను అందించాలన్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన పంటకు రూ.25వేలు పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆయా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రోత్సాహం అందించిందన్నారు. రైతాంగానికి సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సిరిసిల్ల నేతన్నల ఆకలి చావులు ఆపేందుకు గత ప్రభుత్వం బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లు అందించిందన్నారు. కేటీఆర్‌కు ఓటు వేశారన్న అక్కసుతో పద్మశాలీలపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా బతుకమ్మ చీరల ఆర్డర్లను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బతుకమ్మ చీరల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్ అవాస్తవం..

తన ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కొట్టిపారేశారు. అవాస్తవాలను ప్రచారం చేసుకోవడంలో కాంగ్రెస్ నేతలు మొదటి వరుసలో ఉన్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన కేటీఆర్‌పై ఇటువంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో లీగల్ చర్యలు కేటీఆర్ తీసుకుంటున్నారని, నిరాధార ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు సిద్ధంగా ఉండాలన్నారు.

5న జిల్లాలో కేసీఆర్ పర్యటన

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, బోయినపల్లి, చొప్పదండి ప్రాంతాల్లో ఈ నెల 5న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉంటుందని తోట ఆగయ్య తెలిపారు. వ్యవసాయ రంగంతో పాటు ఆయా రంగాల వారిని కేసీఆర్ కలవనున్నారని చెప్పారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌ను కలిసి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాజిరెడ్డి, గజభీంకార్ రాజన్న, మ్యానరవి, సత్తార్, గుండ్లపల్లి పూర్ణచందర్, అడ్డగట్ల మురళి, మాట్ల మధు, చిరంజీవి, నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి



కోనరావుపేట : సుద్దాలలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న వినోద్‌కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 2: జిల్లాలో సర్వాయి పాపన్న వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల ప్రాంతంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి జిల్లా గౌడ సంక్షేమ సంఘం, గోపా ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణగౌడ్, పులి లక్ష్మీపతి గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 2: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నేరెళ్ల సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, గౌడ యువసేన అధ్యక్షుడు రాజుగౌడ్, కోడూరి నరేశ్‌గౌడ్, కొడూరు సంతోష్, తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, ఏప్రిల్ 2: మండలంలోని సుద్దాలలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, ఎంపీటీసీ కాశవేణి మమత, వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్ యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య తదితరులు ఉన్నారు.

వేములవాడ, ఏప్రిల్ 2: వేములవాడ పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళుర్పించారు. ఇక్కడ జేఎసీ నాయకులు నేరెళ్ల తిరుమల గౌడ్, ఉత్తర తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేశంగౌడ్, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్, రాంబాబు, పట్టణాధ్యక్షుడు పురుషంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, LAVUDYA JHONNY NAYAK, S/O. LAVUDYA RAJU NAYAK (OLD NAME), R/O. H.NO. 20-83/2, RUDRANGI VILLAGE & MANDAL, RAJANNA SIRCILLA DIST. PIN: 505307 HAVE CHANGED MY NAME LAVUDYA JAGAN S/O. LAVUDYA RAJU (NEW NAME)
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వరకట్న దాహానికి వివాహిత బలి

చందుర్తి, ఏప్రిల్ 2: అత్తింటి వారి అదనపు కట్న వేధింపులతో సనుగుల అనుబంధ గ్రామం జలపతి తండాకు చెందిన గుగులోతు శోభ (25)మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన భానోతు హీరిబాయ్ శంకర్ కుమార్తె శోభను జలపతి తండాకు చెందిన జలంధర్‌తో ఆరేళ్ల క్రితం వివాహం చేశారు. కాగా అదనపు కట్నం తేవాలని తరచూ శోభను వేధించడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల సమాచారంతో తహసీల్దార్ శ్రీనివాస్, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్ చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల దవాఖానకు తరలించారు. శోభ కు మూడున్నర సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. శోభ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్త జలంధర్, మామ బాలు, అత్తలు ముని, పారవ్వపై అదనపు వరకట్న కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

మద్యం మత్తులో స్నేహితుడి హత్య

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ నాగేంద్రాచారి

మహేశ్ (ఫైల్)

వేములవాడ, ఏప్రిల్ 2: వేములవాడ పట్టణంలో సిర్రం మహేశ్ (46) హత్యకు గురయ్యాడు. స్నేహితుడే మద్యం మత్తులో చంపినట్లు అనుమానిస్తున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సిర్రం మహేశ్ రెండు సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో కూలీ పనిచేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలోనే భగవంతరావు నగర్‌లో గదిని అద్దెకు తీసుకుని ఒంటరిగా ఉంటున్నాడు. మహేశ్‌కు భార్య పద్మ ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా భార్యతో విభేదాలు తలెత్తగా ఆమె తల్లిగారి ఊరైన ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో ఇద్దరు పిల్లలతో ఉంటోంది. మద్యానికి బానిసైన మహేశ్‌కు మరో స్నేహితుడితో పరిచయమైంది. దీంతో ఇద్దరు కలిసి తరచూ మద్యం తాగుతూ కలిసే ఉండేవారని స్థానికులు తెలిపారు. అయితే సోమవారం రాత్రి ఇద్దరు కలిసి మద్యం తాగారు. ఈ క్రమంలో గొడవ జరుగగా, మహేశ్‌ను స్నేహితుడు సిమెంటు రాయితో ముఖంపై బాది హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఇంటి కిరాయి వసూలుకు వచ్చిన యజమాని శ్రీనివాస్ తలుపుపెట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య అక్కడికి చేరుకుని హత్య తీరును పరిశీలించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, ఏప్రిల్ 2 : వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలు, కమిటీల ఏర్పాటు, పనుల విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, టీఎస్ఈడబ్ల్యూడీసీ, ప్యాకేజీ-9 ఈఈలు, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 510 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 309 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్ఎం, మహిళా సంఘాల్లోని సభ్యులతో 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల్లో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. జాతీయ బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో అన్ని మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. సమీక్షలో ఈఈలు అనిత సింగనాథ్, సూర్యప్రకాశ్, అమరేందర్‌రెడ్డి, డీఈవో రమేశ్‌కుమార్, డీఆర్‌డీవో శేషాద్రి పాల్గొన్నారు.

అక్రమ నగదుపై సమాచారమివ్వాలి

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, బంగారు ఇతర విలువైన ఆభరణాలు, విలువైన వస్తువుల నిలువ, రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఆదాయ పన్ను శాఖకు తెలియజేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనం కోసం నిల్వ, రవాణా, పంపిణీ చేసిన నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 18004251788 ఆదాయ పన్ను టోల్‌ఫ్రీ నెంబర్‌కు లేదా 040-23426201, 23426202 ల్యాండ్ లైన్ నెంబరు లేదా వాట్సాప్ నెంబర్ 86887 01400 లేదా cleantelanganaelections@incomtax.gov.in అనే మెయిల్ ఐడీకి అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కోనరావుపేట, ఏప్రిల్ 2: మండలంలోని నిమ్మపల్లి గ్రామ పరిధిలోని తండా, గోవిందరావుపేట తండాల్లో కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎక్సైజ్ పోలీస్ వరప్రసాద్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై మూకుమ్మడి దాడులు నిర్వహించారు. ఒకేసారి ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్, డీటీఫ్ సిరిసిల్ల సంయుక్తంగా ఐదు వాహనాలతో దాడులు చేయగా 10లీటర్ల గుడుంబా, 800 లీటర్ల బెల్లం పానకాన్ని పట్టుకున్నారు. దీంతో బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి బెల్లం పానకంను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

17వ పోలీస్ బెటాలియన్‌లో రేపు ఇంటర్వ్యూలు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 2: సిరిసిల్లలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని కమాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత డాక్యుమెంట్లతో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. వివరాలకు 87126 57570 సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

వేములవాడ రూరల్, ఏప్రిల్ 2: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో పోలీసుల తనిఖీల్లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్నారనే అనుమానంతో ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా క్వింటాల్ యాభై కిలోల రేషన్ బియ్యం పట్టుబడిందని ఎస్ఐ పేర్కొన్నారు. బియ్యాన్ని సీజ్‌చేసి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

వేములవాడ రూరల్, ఏప్రిల్ 2: వేములవాడ రూరల్ మండలం వట్టెంల వద్ద తనిఖీల్లో లక్ష రూపాయలు పట్టుబడినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ, వట్టెంల వద్ద చేపట్టిన తనిఖీల్లో వేములవాడకు చెందిన రాజశేఖర్ వద్ద రూ.లక్ష లభించాయన్నారు. పట్టుబడ్డ డబ్బులను సీజ్ చేయడంతోపాటు ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. యాభై వేల కంటే ఎక్కువగా డబ్బులు తీసుకెళ్తే ఎన్నికల నియమామళి ప్రకారం సీజ్ చేస్తామన్నారు.

జిల్లెల్ల చెక్‌పోస్టులో రూ.93,500..

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 2: హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు ఓ వ్యక్తి కారులో వస్తుండగా, మంగళవారం జిల్లెల్ల చెక్‌పోస్ట్‌లో వాహనాలు తనిఖీ చేయగా రూ.93,500 నగదు లభ్యమైంది. సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారులు ఏఈ సుమన్, ఏఆర్ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇక్కడ కొండికొప్పుల శ్రీనివాస్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రుద్రంగి, ఏప్రిల్ 2 : 33/11 కేవీ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా రుద్రంగిలో నేడు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చందుర్తి సెస్ ఏఈ మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నిమ్మపల్లి పరిధిలోని గొల్లపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

కోనరావుపేట, ఏప్రిల్ 2: నిమ్మపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త చిగుర్ల సత్యం గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించారు. ఓదార్చి అండగా ఉంటానని భరోసానిచ్చారు. అలాగే సుద్దాలలో దొబ్బల ప్రేమ్ ప్రమాదంలో గాయపడగా ఇంటికెళ్లి పరామర్శించారు. అంతకు ముందు కొండాపూర్, నిమ్మపల్లి మధ్య వరదకు కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించి త్వరగా నిర్మించాలని సూచించారు.

సమస్యలపై సత్వరమే స్పందించండి

పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో పరిశీలిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అధికారులు

వేములవాడ,ఏప్రిల్ 2: వేసవి సందర్భంగా విద్యుత్ సమస్యలపై అందుబాటులో ఉండి పరిష్కరించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మహాలక్ష్మి వీధి, కోనాయిపల్లి, మల్లారం రహదారిలో అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి మాట్లాడారు. రైతులు, వినియోగదారుల నుంచి తెలుసుకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సెస్ ఎండీ రమేశ్, ఏడీఈ శ్రీధర్, ఏఈ సిద్ధార్థ, నాయకులు నామాల లక్ష్మీరాజం ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో 5కే రన్ ప్రారంభిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ

వేములవాడ, ఏప్రిల్ 2: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వేములవాడ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రాజేశ్వర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి తిప్పాపూర్ వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రన్‌ను ఆర్డీవో ప్రారంభించి మాట్లాడారు. మార్చి 31 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీవో గొట్టె శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి రాందాస్, తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

ఉద్యోగిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, డీఈవో రమేశ